

# త్యాగాల పుట్టుక తెలంగాణ


- ఎందరో విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల ఆత్మబలిదానం
- నీళ్లు, నిధులు, ఉద్యోగాలే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ
- పెద్ద మనుష్యుల ఒప్పందమే తెలంగాణ ఆవిర్భావానికి నాంధి
- 1952 నుంచి 2014వరకు పోరాటాల ఫలితమే తెలంగాణ
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేడు
- దశాబ్ధి ఉత్సవాలకు సకల ఏర్పాట్లు

**భూత్పూర్,జూన్ 1, ప్రభాతవార్త :** ఎందరో త్యాగధనుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ.ఆరు దశాబ్దాల పోరాటాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటికి సరిగ్గా పదేళ్లు నిండిన సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంతో పాటు దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వంలో పాటు పలు రాజకీయ పార్టీలు సన్నద్ధమౌతున్నాయి. నీళ్లు,నిధులు, ఉద్యోగాలే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కారణమైంది.ఎన్నో కమిటీలు,పెద్ద మనుష్యుల ఒప్పంధాలు ఏర్పాటు జరిగినప్పటికి తెలంగాణకు న్యాయం జరగనందున అటు ఎన్‌టీపీసీ ఉద్యోగులు,కార్మికులు ఇటు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉద్యమబాట పట్టారు. కమిటీలు,ఒప్పందాల ప్రకారం 85శాతం ఉద్యోగాలు తెలంగాణ స్థానికులకు ఇవ్వాలని, మిగిలిన 15శాతం తెలంగాణేతరులకు ఇవ్వాలనే ఒప్పందాలు కుదిరినప్పటికి అవేవి అమలు కాకపోవడంతో ఆగ్రహించిన ఎన్‌టిపీసీ ఉద్యోగులు, ఉస్మానియా విద్యార్థులు 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమం మొదలైంది.దాదాపుగా మూడొందలరే పైగా విద్యార్థులు అమరులైనారు. దీంతో విద్యార్థులు,నిరుద్యోగులు ఆంధ్రా గోబ్యాక్ అంటూ ఉద్యమించి దాదాపుగా ఆరు వందల మందికి పైగా తమ విలువైన ప్రాణాల్ని పోగొట్టుకున్నారు.అంతకు ముందు 1952లో ముల్కి ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.ఆంధ్రా ఉద్యోగులకు తెలంగాణ విద్యార్థుల నడుమ చెలరేగిన ఈఉద్యమం తెలంగాణ ప్రాంతీయవాదాన్ని బలంగా విని పించింది. ఇడ్లీ,సాంబార్ గోబ్యాక్.. అంటూ విద్యార్థులు ముల్కి ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. ఈ క్రమంల ఎందరో విద్యార్థులు అమరులయ్యారు.దీన్ని సహించని కేసీఆర్ కొందరు తెలంగాణ పెద్దల్ని కలిసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గూర్చి వారితో చర్చించారు. తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో జలదృశ్యంలో 2001 ఎప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) పేరిట ఉద్యమ పార్టీని స్థాపించారు.పార్టీనీ స్థాపించిన కొద్ది నెలలకే కరింనగర్‌లో సింహగర్జన పేరిట భారీ బహిరంగసభనేర్పాటు చేసి సక్సెస్ అయ్యారు.మరికొద్ది నెలలకే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా టీఆర్ఎస్ భారీ మెజార్టీ స్థానాలు దక్కించుకుని జిల్లా పరిషత్,మండల పరిషత్తులలో పాగాను వేసింది. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టి 42స్థానాలు దక్కించుని తన సత్తాను చాటింది.2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీతో పొత్తుపెట్టుకుని టీఆర్ ఎస్ ఆశించిన ఫలితాలు దక్కక చాలా స్థానాలు కోల్పో యింది.ఇదిలా ఉంటే 2009 నవంబర్ 28న నాటి ఆంధ్రా పాలకులు తెలంగాణ సొత్తయిన హైదరాబాద్‌ను ఫ్రీజోన్‌గా ప్రకటించడంతో తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్‌కు జరు గుతున్న అన్యాయాన్ని సహించని కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫ్రీజోన్ అంశాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమబాట పట్టారు. ఫ్రీజోన్ వల్ల ఇక్కడి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కకుండా పోతాయని తలచి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు.పదకొండు రోజుల పాటు సాగిన ఆమరణదీక్షలో కేసీఆర్ పచ్చినీళ్ల కూడా ముట్టకుండా ఉండి పోవడంతో ఆరోగ్యం క్షీణించి,ఆయన శుష్కించి పోవడంతో తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు,ఉద్యోగులు, కార్మికులు జేపీసీలుగా ఏర్పడి ఉవ్యమించి తెలంగాణ ఉద్యమాన్ని




మరింత తీవ్రం చేశారు.దిగివచ్చిన యుపీఏ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రకటించగా,దీన్ని జీర్ణించుకోలేని ఆంధ్రావాదులు సమైక్యరాష్ట్రంగా ఉండాలని వారు ఉద్యమాలు చేపట్టారు.ఆంధ్రావలసవాదుల ఉద్యమం తీవ్రతరం కావడంతో దిగివచ్చిన కేంద్రం తెలంగాణ ప్రకటనను వాపస్ తీసుకుని అధ్యయన కమిటీలకు అప్పగించింది.ఆంధ్రా పాలకులకు తలొగ్గిన కేంద్రం వైఖరిని నిరసిస్తూ కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యోగులు,నిరుద్యోగులు, కార్మికులు,యువకులు,విద్యార్థులు సమ్మెబాట పట్టారు.సకల జనుల సమ్మె,మిలేనియం మార్చ్ వంటి నిరసన కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాయి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించిన అన్ని పార్టీలు తమ తమ స్థాయిలో ఉద్యమాలు చేశారు.సకల జనుల సమ్మెతో సకల జనులు రొడెక్కారు.రోడ్లపైనే వంటావార్పులు చేస్తూ తన వినూత్న నిరసనలు తెలిపారు.ఆర్టీసీ,సింగరేణి కార్మికులు సమ్మెలో తమ వంతు పాత్ర నిర్వర్తించడంతో పాటు బస్సు ప్రయాణాలు, సింగరేణి బొగ్గు ఉత్పత్తులను నిరవధికంగా నిలిపివేశారు.ఎన్‌టిపీసీ విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో ప్రభుత్వానికి రోజుకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది.దీంతో కేంద్రం లోని ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపీఏసర్కార్ దిగివచ్చి చైర్‌పర్సన్ సోనియా గాంధీ పార్లమెంట్ తెలంగాణ బిల్లును పాస్ చేయించి కేంద్రం తెలంగాణను ఇస్తున్నట్లు ప్రకటించారు. 2014 జూన్ రెండో తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు,యువజన సంఘాలు,ఆయా పార్టీలు తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలనెగురవేస్తూ సంబురాలు నిర్వహిస్తూ వస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా కవుల పాత్ర ఎంతైనా ఉందని చెప్పాలి. నిజాం నిరంకుశపాలనలో మగ్గుతున్న తెలంగాణ ప్రజల్ని పీడించిన రజాకార్ల ఆట కట్టేందుకు జిల్లా నుంచి ఎందరో సమరయోధులు నడుం బిగించారు.సంస్థానాధీశులు, దొరలు, భూస్వాముల మధ్య నలిగిన ఉమ్మడి పాలమూరు బిడ్డల్ని సంరక్షించేందుకు నాయకత్వం వహించి తమ రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపిన కవులు,కళాకారులకు పాలమూరు పట్టిళ్లుగా మారిందనే చెప్పాలి. ఈ కోవలో నేటి గద్వాల జిల్లా ఇటిక్యాలకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి, కందూరు రాజధానిగా చేసుకుని పాలించి తన కవితల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపిన గోన బుద్దారెడ్డి,బూర్గుల రామకృష్ణారావు, రాజా రావుబహద్దూర్ వెంకట్రామారెడ్డి, రాజా రామేశ్వరరావు వంటి నాయకులు -మిగతా4లో..


మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


# లెక్కింపు విధులు సజావుగా నిర్వహించాలి

- ◆ మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్
- ◆ ఒక్కో కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు..
- ◆ కౌంటింగ్ సిబ్బందికి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణ



మాట్లాడుతున్న కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 01 ప్రభాతవార్త :** జూన్ 4న నిర్వహించే మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ కౌంటింగ్ ఎన్నికల నిబంధలనను సరించి లెక్కింపు సిబ్బంది విధులు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించే కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, మైక్రో అబ్జర్వర్‌లకు కౌంటింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లోకి ఉదయం ఆరు గంటలకే చేరుకుని తమ తమ టేబుళ్ల వద్ద హాజరు కావాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని ప్రతి ఒక్కరు ఐడెంటిటి కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరూ కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. లెక్కింపు సిబ్బంది గానీ, ఏజెంట్లు గానీ చరవాణి ఉపయోగించరాదని, సిబ్బందికి కావల్సిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది (కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు మైక్రో అబ్జర్వర్లకు) శిక్షణ ద్వారా అన్ని అంశాలు నేర్చుకోవాలని అన్నారు. అదనపు పాలనాధికారులు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావులు మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది ఈవియం కౌంటింగ్ పద్దతులను తప్పక అనుసరించాలని అన్నారు. ఒక్కో కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్ల ఏర్పాటు చేయబడుతాయని, ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు సహాయకులు, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది కౌంటింగ్ విధి విధానాలను తప్పక అవగతం చేసుకోవాలని అన్నారు. శిక్షణ నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ సిబ్బంది వివరాలు తెలిపారు.ఈ శిక్షణలో 75 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 86 మంది సహాయకులు, 79 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌శివేంద్రప్రతాప్,సహాయక రిటర్నింగ్ అధికారులు,డీఈఓ రవిందర్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, ఎన్నికల సిబ్బంది

# ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం
- ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఎర్రవల్లి వద్ద ఘటన



ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలు

**ఇటిక్యాల,జూన్ 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి ఎర్రవల్లి గ్రామం వద్ద జి.జె 01 సి.టి. 7227 నంబర్ గల లారీని ఎపి 29జి 5553 నంబర్ గల స్కార్పియో వాహనం కారు వెనుక నుండి ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం రాత్రి 11 గం.ల సమయంలో ఎర్రవల్లి గ్రామం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆళ్లగడ్డకు చెందిన వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఇటీవల ఆళ్లగడ్డలో ఉన్న బంధువుల వివాహం ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఏపి 29జి 5553 నంబర్ గల స్కార్పియో కారు వాహనంలో వెళ్లి వివాహ కార్యక్రమం ముగించుకుని శుక్రవారం అదే కారులో హైదరాబాద్‌కు బయలుదేరి వెళుతుండగా రాత్రి 11 గం.ల సమయంలో మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి ఎర్రవల్లి గ్రామం వద్ద ముందు ఉన్న లారీని కారు వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వెంకటేష్ (38), పుష్ప (35), లత (55) ఆదిత్య 8 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. అంతేకాక మృతుడు వెంకటేష్ అక్క కవిత, ఆమె కూతురు తరుణి, కుమారుడు నందుకు తీవ్ర ఆయాలు తగిలాయి.ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న అలంపూర్ సిఐ రవిబాబు, స్థానిక ఎస్సై వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు నిర్వహించి తీవ్ర గాయాలైన వారిని మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించి ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.



నుజ్జునుజ్జయిన వాహనం

# మరికొన్ని గంటల్లోనే..

- నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం
- ఐదు టేబుళ్లలో లెక్కింపు..రెండు గంటల్లో రిజల్ట్
- 1439 ఓట్లకుగానూ 1437పోలింగ్..
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్1, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలవడనున్నాయి. ఉత్కంఠగా సాగిన పోరులో గెలుపుపై ఎవరి ధీమా వారికి ఉన్నది. ప్రధానంగా పోటీ కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి మధ్యే గెలుపోటములు ఉండనున్నాయి. ఉమ్మడి జిల్లాలో 10కేంద్రాల్లో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఉప ఎన్నిక ఫలితం కౌంటింగ్ ప్రారంభమైన రెండు గంటల్లోనే తేలనున్నది. ఉమ్మడి ఉప ఎన్నికకు మార్చి 28న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఎంపీలు 2, 3 ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు 14, జెడ్పీటీసీలు 83,కౌన్సిలర్లు 449, ఎంపీటీసీలు 888 కలిపి మొత్తం 1439మంది సభ్యులు ఓటర్లు ఉండగా 1437ఓట్లు పోలయ్యాయి. ప్రాధాన్యత ఓట్లు ప్రకారం విజేతను ప్రకటిస్తారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి సంఖ్యాబలం ఉండడంతో అభ్యర్థి నవీన్‌రెడ్డి తానే గెలుస్తామనే ధీమాలో ఉన్నారు. గత ప్రభుత్వంపై వ్యతిరేఖత ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతోపాటు తమకు అనుకూలంగా ఓటు వేస్తారని, చాలా మంది ఇప్పటికే హస్తం గూటికి చేరడంతోపాటు చేరని వాళ్లు కూడా చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మన్నె జీవన్‌రెడ్డి కూడా తానే గెలుస్తాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల లెక్కింపు సదర్భంగా మహబూబ్‌నగర్‌లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు సిద్ధం

- నేడు ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- మొదటి ప్రాధాన్యత ఓట్ల ఆధారంగా గెలుపు నిర్ధారణ
- మొత్తం ఐదు టేబుళ్లు ఏర్పాటు
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవినాయక్



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా రిటర్నింగ్ అధికారి రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 01 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. నేడు (జూన్ 2) నిర్వహించనున్న కౌంటింగ్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. శనివారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న ఉదయం 8 గం.లకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుంది. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6.30 కల్లా కౌంటింగ్ కేంద్రంలో రిపోర్టు చేస్తారు. కౌంటింగ్ టేబుల్స్ వద్ద కేటాయింపు చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంటుందని అన్నారు. ఉదయం 7.30 గం.లకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి బ్యాలెట్ బాక్సులు తీసుకు వస్తారు.కౌంటింగ్ టేబుల్స్ వద్ద ఏ ట్రైంకి చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారు. కాబట్టి కౌంటింగ్‌లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతారు. కౌంటింగ్ కోసం ఐదు టేబుల్‌లను ఏర్పాటు చేశారు. ప్రారంభం లెక్కింపులో మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో 17 నమోదైన ఓట్లను,వచ్చిన బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు. అనంతరం మొత్తం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావలసిన కోటాను నిర్ధారిస్తారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కించి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడా ఓట్లను సాధించినట్లయితే అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. ఏ అభ్యర్థికి కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి తదుపరి ప్రాధాన్యతను క్రమం ఆధారంగా ఓట్ల లెక్కింపు జరుపుతారు. ఈ ప్రక్రియ ఏదేని అభ్యర్థి కోటాను సాధించే వరకు చేపడతారు. ఏ అభ్యర్థికి కోటా రానట్లయితే చివరికి మిగిలిన అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. కౌంటింగన ఏజెంట్ సమక్షంలో కౌంటింగ్ జరుగుతుందని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఏఆర్ఓ ఎస్. మోహన్‌రావు అన్నారు.






ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి రవినాయక్

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సత్వరమే పనులు పూర్తి చేయండి

◆గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతి పాదనలకు అనుగుణంగా పనులను నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గద్వాలలోని గంజిపేట ప్రభుత్వ ప్రాథమిక పాంˇశాల, మోమిన్ మొహల్లా ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మోమిన్ మొహల్లా పాఠశాలలో ఇదివరకే టాయిలెట్స్ ఉండగా కొత్తగా నిర్మించడం దేనికని అధికారులను ప్రశ్నించారు. పలు తరగతి గదులపై కప్పు వర్షాకాలంలో కారే పరిస్థితులు ఉండడంతో వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు చేయక పోవడానికి కారణమేంటని అధికారులను ప్రశ్నించారు. ఆయా పనులను ప్రాధాన్యతను క్రమంలో గుర్తించకుండా కార్యాలయాల్లో కూర్చుని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారా అని ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరమైన ప్రతిపాదనలు చేసిన సంబంధిత అధికారికి మెమో జారీ చేయాలని ఆదేశించారు. పాఠ శాలలు ప్రారంభమయ్యే నాటికి మిగిలిన పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ డిఈ సందీప్, ఏఈలు తదితరులు ఉన్నారు.

# నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తే చర్యలు



అక్రమంగా దాచి ఉంచిన నల్లబెల్లం స్వాధీనం చేసుకున్న ఎస్సై

**లింగాల, జూన్ 01 ప్రభాతవార్త:** ఎవరైనా అక్రమంగా నల్లబెల్లాన్ని రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ మోహన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అక్రమంగా దాచి ఉంచిన నల్లబెల్లం స్థావరాలపై పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన శ్రీశైలం తన వ్యవసాయ పొలంలో గడ్డివాములో అక్రమంగా దాచి ఉంచిన 25 బ్యాగుల నల్లబెల్లం, 10 కిలోల పట్టికను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అక్రమంగా నల్లబెల్లం దాచిఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి వారైనా సరే నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ వ్యవస్థాపక వంశీయులు

**మల్దకల్,జూన్ 1 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, కార్యనిర్వాహణాధికారి సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు సుప్రభాత సేవ, అభిషేకాలు, అలంకార సేవ, మహా మంగళహారతి, నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన శంకరన్న దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, చంద్రశేఖర్ రావు, ధర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్‌ల పెంపుదల కోసం ఇంటింటా ప్రచారం



అడ్మిషన్ల పెంపుదల కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించిన అధ్యాపక బృందం

**మల్దకల్ జూన్ 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ అధ్యా పక బృందం శనివారం ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు మరియు కళాశాల ప్రత్యేకతలు ఉత్తీర్ణత శాతాన్ని ఇంటింటా ప్రచారం నిర్వహించి అడ్మిషన్ల పెంపుదల కోసం ప్రయత్నిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేశ్ లింగం తెలిపారు. ఈ సందర్భం గా అధ్యాపకులు మద్దెలబండ, కుర్తిరావుల చెరువు, మల్దకల్ గ్రామాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, తల్లిదండ్రులను కలిసి ఉచిత పాఠ్య పుస్తకాలు, ఒత్తిడిలేని అవగాహన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ప్రభుత్వ కళాశాలలో లభిస్తుందని వివరించి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రవేశం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వారు గ్రామా లలోని విద్యావంతులు మరియు నాయకులు, మీడియా ప్రతినిధులు, యువకులు, పూర్వవిద్యార్థులతో మమేకమై అడ్మిషన్ల పెంపుదల కోసం ప్రయత్నిస్తున్నట్లు, ఈ విషయంలో వారి సహాయ సహకారాలు కూడా అందించాలని కోరినట్లు తెలిపారు.

## దశాబ్దిదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొందాం!

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి



**దేవరకద్ర,జూన్ 01 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకలను దేవరకద్ర మండలంలో ఘనం జరుపుకొందామని దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి కోరారు. దేవరకద్రలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిదినోత్సవం సందర్భంగా మండలంలో అన్ని గ్రామ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామా పార్టీ నాయకులు,కార్యకర్తలు అదికసంఖ్యలో పాల్గొనాలని అంజిల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2552 ధర పలికిన సోన

**దేవరకద్ర,జూన్01 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శనివారం రైతులు 13 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2552 ధర పలికింది. అతితక్కువగారూ.2472 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

### అంత్యక్రియలకు ప్రభుత్వపరంగా 20 వేల రూపాయల సహాయం




నగదును అందజేస్తున్న కోదండపురం ఎస్సై స్వాతి

**ఇటిక్యాల జూన్ 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొదండపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చెన్నకేశవులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్ లని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం లింగన్వాయి గ్రామంలో జిల్లా ఎస్పి రితిరాజ్,ఆదేశాల మేరకు కోదండపూరం ఎస్సై స్వాతి గ్రామానికి చేరుకొని భౌతికకాయనికి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20వేల రూపాయల నగదును బాధిత కుటుంబబానికి అందజేశారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ సతీమణి చెన్నమ్మను ఎస్సై స్వాతిఓదార్చి ఆ కుటుంబాపికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు పరీక్ష నిర్వహించే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలి

**మాగనూరు,జూన్ 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మాగనూరులో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా అన్ని మండలాల్లో గత 15,20 ఏళ్లుగా ఆశా వర్కర్స్ గ్రామాల్లో, పట్టణాల్లో గర్భిణీలకు, పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రభుత్వం నిర్వహించే వ్యాక్సిన్ కార్యక్రమం, టిబి సర్వే, లెప్రసి సర్వే, బిఎల్ఓ డ్యూటీలు తదితర అనేక పనులు చేస్తూ కనీస వేతనానికి నోచుకోకుండా పని చేస్తున్నారు. పనికి తగ్గ పారితోషికం ఇవ్వకుండా ఆశాలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని మండల పిహెచ్‌సి కేంద్రాల్లో ఆశాలు ఎదుర్కొం టున్న సమస్యలపై మాగనూరు మండల కేంద్రంలో డా.నాగజ్యోతికి వినతి పత్రం సమర్పించారు. ఆశాలను ఇబ్బందులకు గురిచేసే పరీక్ష విధా నాన్ని ఉపసంహరించుకోవాలనిఆశాల పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని పనిభారం తగ్గించాలని ఫిక్స్ వేతనం అమలు చేయాలని కోరుతూ ఈ మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోకన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు, ఆశా వర్కర్లు, యూనియన్ మండల నాయకులుపారిజాత,సారిక, రేణుక,ఆశమ్మ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న ఆశా వర్కర్లు

# ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల,జూన్ 01 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామంలో శనివారం బొడ్రాయి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కమిటి, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం ఆలయాల శుద్ధి, అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షా బంధనం, అన్ని దేవతల విగ్రహాలకు అభిషేకాలు, విశేష అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు వారి ఇంటి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకాలు చేశారు. బొడ్రాయికి పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ ప్రాంగణంలో మూలమంత్ర వాహనాలు, హోమం, తదుపరి పూర్ణాహుతి, మహానివేదన, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ దేవతలైన కోటమైసమ్మ పోచమ్మ దేవతలకు బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, జడ్పీటిసి అనంతప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,ఆలయ కమిటి ఛైర్మన్ కట్ట నారాయణరెడ్డి, కట్ట చంద్రారెడ్డి, కట్ట గోపాల్‌రెడ్డి, కొత్తపెద్ద జంగిరెడ్డి, సూరం నారాయణరెడ్డి, తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, కట్ట చిన్న జనార్ధన్‌రెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, కట్ట వీరారెడ్డి, సూరం వెంకట్‌రెడ్డి, కర్నాటి సత్యం,పెద్దిరెడ్డి బుసిరెడ్డి, పాపిశెట్టి కుమారస్వామి, కదిరె కృష్ణయ్య, కట్ట మల్లారెడ్డి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.అదేవిధంగా కొత్తరామ్‌నగర్, గట్టుకాడిపల్లి తదితర గ్రామాల్లో బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ , ఆలయ ప్రాంగణంలో జరిగిన హోమంలో పాల్గొన్న భక్తులు

# రైతలకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

### అఖిలభారత ప్రగతశీల రైతు సంఘం డిమాండ్




**అమరచింత జూన్ 1 ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కే రాజన్న డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ, రైతులు వర్షాకాలం పంట కాలంలో దుక్కులు దున్నుతున్న ప్రభుత్వం విత్తనాలు,ఎరువులను పంపిణీ చేయడంలో లేదని ఆయన అన్నారు రైతులకు అన్ని రకాల పంటలకు ఉచితంగా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే రైతులకు వ్యవసాయ ఉత్పత్తి సాధనలో మినీ ట్రాక్టర్స్, సబ్సిడీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేవారు. కేంద్రప్రభుత్వం ఎన్నికలలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు ఆదాయం పెంచుతామని కేంద్ర ప్రభుత్వం చెప్పిన ఇప్పటి వరకుఅమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేవారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలను ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ప్రకారం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, చింతలన్న, కురుమన్న, మహమూద్, సత్తన్న, భక్తరాజ్, ఆంజనేయులు, సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎమ్‌లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి



జిల్లా ప్రోగ్రాం అధికారికి వినతి పత్రం ఇచ్చిన బిఎస్పి పార్టీ నాయకులు

**ఇటిక్యాల జూన్1 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రులలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు పలు డిమాండ్లతో ఉన్న వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్రవంతికి శనివారం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వం ఆసుపత్రిలలో కాంట్రాక్ట్ పద్దతిలో ఏఎన్ఎంలు జిల్లాలో 200 మంది పైగా పని చేస్తున్నారని 2008 నుండి పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు వారిని రెగ్యులరైజ్ చేయడం లేదన్నారు. కనీసం గ్రాస్ శాలరీ కూడా పెంచడం లేదని కానీ ప్రభుత్వాలు వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం వేలాది మంది కాంట్రాక్టు ఏఎన్ఎం ఉద్యోగులు వివిధ ఆస్పత్రిలో పనిచేస్తున్నారని కేవలం జోగులాంబ గద్వాల జిల్లాలోనే 200 మందికి పైగా ఏఎన్ఎంలు ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్నారని చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమను రెగ్యులరైజ్ చేస్తారని ఆశతో ఉన్న ఏఎన్ఎంలకు నిరాశ ఎదురయిందని వారిని రెగ్యులరైజ్ చేయడంతో పాటు 5 నెలల ప్రసూతి సెలువులను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నేటికైనా స్పందించి ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేసి, ప్రసూతి సెలువులను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో వివరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జి.మణికుమార్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న, ఇటిక్యాలమండల అధ్యక్షులు సికిందర్,మండలశాఖ నాయకులు ఆకెపోగు బీసన్న ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆభయాంజనేయస్వామి జయంతి వేడుకలు



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,జూన్ 01 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కొలువుదీరిన శ్రీ ఆభయాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచవర్ణాలతో,సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.దీంతో స్వామివారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు

**ఇటిక్యాల,జూన్ 01 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతులకు తూతూ మంత్రంగా విత్తనాలు పంపిణీ చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరెందర్‌కు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసిందని రైతు సంక్షేమం, వ్యవసాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రతిపాదనలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ముందస్తు ప్రతిపాదనలు పంపకుండా కావాలని వారం రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతులపై లాఠీఛార్జి చేయించిందని ఆరోపించారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమను కుమ్మరిస్తుందని నేటికి ఎంత విస్తీర్ణంలో ఏఏ వ్యవసాయ పంటు వేయాలో రైతులకు అవగాహన కల్పించడం లేదని వ్యవసాయ రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు నాణ్యమైన ఎరువులను పంపిణీ చేయాలని అదేవిధంగా నకిలీ విత్తనాలపై నిఘా పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే పంట పొలాల విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలను పంపిణీ చేయాలని కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్‌లో విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి వ్యవసాయ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది దళారులు కాలం చెల్లిన విత్తనాలను వ్యవసాయ రైతలను మోసం చేసి విక్రయిస్తున్నారని అటువంటి దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు.వినతి పత్రంసమర్పించిన వారిలోబీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జి.మణికుమార్,ఇటిక్యాల మండలశాఖనాయకులు ఆకెపోగు బీసన్న పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

-జాతీయ జెండానెగుర వేయనున్న మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్

**భూత్పూర్,జూన్ 1,ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ భూత్పూర్ పట్టణ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్ తెలిపారు.జాతీయ రహదారి కూడలి భూత్పూర్ చౌరస్తాలో భారత జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఎగుర వేస్తారని, పట్టణంలోని తెలంగాణవాదులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని సురేష్‌గౌడ్ పిలుపునిచ్చారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే



తాడూరులో పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జూన్ 1 ప్రభాతవార్త:** మండలంలోని తాడూరు గ్రామంలో దుర్గాసాయి మాతృమూర్తి శనివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ దుర్గాసాయి ఇంటికి చేరుకుని మాతృమూర్తి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆశాలకు నష్టం కలిగించే పరీక్షను ఉపసంహరించుకోవాలి



**పాన్‌గల్ జూన్1 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు పరీక్షలు నిర్వహించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్స్ యూని యన్ సీఐటీయు పాన్‌గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం డా.హరినాథ్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ అలివేల, లక్ష్మి, సువర్ణ, ఆశమ్మలు మాట్లాడుతూ ఆశావర్కర్లకు నేటికి ఫిక్స్ వేతనం లేదని ఫిక్స్‌వేతనం కోసం ఉద్యమించాలన్నారు. ఆశవర్కర్స్ కు నష్టం కలి గించే ఉద్యోగాలను ఇబ్బంది పెట్టే సమస్యలు సృష్టించి ఆశవర్కర్స్ కు ఎగ్జామ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. చదు వుతో సంబంధం లేకుండా కూడా కొంతమంది ఆశవర్కర్లు ఏళ్ల తరబడి విధు లు నిర్వహిస్తున్నారు. ఆశవర్కర్లు, ఒకవైపు పనిబారంతో ఇబ్బంది పడు తుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతా మనడం సరైన విధానం కాదన్నారు.పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్య క్రమంలో ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు సత్కారం



**వనపర్తి ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పానుగల్ పిఎస్ ఎస్.గోపాల్‌రెడ్డి, ఏఎస్సై మదనాపూర్ ఐపిఎస్, ఎం.చెన్నయ్య, హెడ్ కానిస్టేబుల్ పెద్దమందడి పిఎస్ జిల్లా ఎస్పీ రక్షిత కెమూర్తి ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిన్నటితో తమ సర్వీస్ ను ముగించుకుని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 35 సంవత్సరాల 4 నెలల 27 రోజులు క్రమశిక్షణతో పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు అడిషనల్ ఎస్పీ ఎఆర్ వీరరెడ్డి, డిఎస్పి జె.వెంకటేశ్వరరావు,రిజర్వ్ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

-ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ రవి, ఏఓ మంజుల



ఫర్టిలైజర్ షాపులను పరిశీలిస్తున్న ఎస్ఐ రవి, ఏఓ మంజుల

**వెల్దండ, జూన్01 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రవి, ఏఓ మంజులలు పేర్కొన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంతో పాటు అజిలాపూర్, భైరాపూర్ గ్రామాల్లో విత్తన, పురుగు మందుల, ఎరువుల డీలర్ల దుకాణాలను పోలీస్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి, ఏఓ మంజుల మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు అందించాలని, స్టాక్ రికార్డునందు స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, బ్లాక్ బోర్డుపై విత్తన ధర, స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. విత్తనాలను ఎమ్మార్పీ ధరకు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాట్ల హద్దులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పాన్‌గల్ జూన్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 231 లో రెండు ఎకరాల 30 గుంటల్లో ఏర్పాటు చేసిన ప్లాట్లలో ఏర్పాటు చేసిన హద్దులను తొలగించిన వారిపై చర్యలను తీసుకోవాలని తాజామాజీ సర్పంచు ముంత బాలస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం తాహసిల్దార్ సుభాష్ నాయుడు ఎస్సై వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గత తాహసిల్దార్ చక్రపాణిలు ప్రొసీడింగ్ పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. అధికారికంగా ఇచ్చిన ప్లాట్‌లలో మాజీ ప్రజా ప్రతినిధి ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన చత్రపతి అనే వ్యక్తి జెసిబి సహకారంతో ప్లాట్ల హద్దులను తొలగించి చదును చేయడం జరిగిందన్నారు. హద్దులు తొలగించిన వారిపై తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్‌రాములు, ఖాదర్, రాము టైగర్ రాముడు, తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ సుభాష్ నాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## వైభవంగా హజ్రత్ శాలీ పహిల్వాన్ దర్గా ఉర్సు



**అలంపూర్ జూన్1 ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన హజ్రత్ శాలి పహిల్వాన్ దర్గా 773 వ ఉర్సు మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. శనివారం నిర్వహించిన పెద్ద కిస్తీ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజేయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం పెద్ద కిస్తీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కిస్తీ పోటీలను తిలకిచేందుకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మత సామరస్యానికి ప్రతీకగాఅందరు కలిసి ఈఉర్సు ను ప్రతిఏటా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ



**రేవల్లి జూన్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏదుల గ్రామాలలో విత్తన విక్రయ డీలర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విత్తన విక్రయ డీలర్లకు వాల్లు సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, కల్తీ నకిలీ విత్తనాలు అమ్మరాదని, ఎలాంటి విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా బిల్లు రసీదు ఇవ్వాలని , ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువగా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని , కృత్రిమ విత్తనాల కొరత రైతులకు సృష్టించరాదు అని ,లేబుల్ ప్యాకింగ్ లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బిటి-3 పత్తి విత్తనాలు అమ్మవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఒ తో పాటు ఏఎస్ఐ రాములు మండల ఆర్ఐ యాదయ్యలు ఉన్నారు.

## సార విక్రయదారుల బైండవర్



**పాన్‌గల్ జూన్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండా శాఖాపూర్ తండా కిష్టాపూర్ తండాలో అక్రమంగా నాటుసారా నల్లబెల్లం విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అరెస్టు చేసిన 15 మందిని శనివారం డిప్యూటీ తాహసిల్దార్ అశోక్ కుమార్ ఏదుట లక్ష రూపాయలు పూచికత్తుపై బైండోవర్ చేసినట్లు ఎస్సై సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారా రహిత మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో కృషి చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా నాటు సారా బెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పర్ణికరెడ్డిని కలిసిన అమూల్యరెడ్డి



**కోయిల్‌కొండ,జూన్ 01 ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డిని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దివంగత నేత రెడ్డిగారి రవిందర్‌రెడ్డి సతీమణి రెడ్డిగారి అమూల్యరెడ్డి శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం పని చేయాలన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందన్నారు. రెడ్డిగారి అమూల్యరెడ్డితో కాసేపు ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డిగారి సురెందర్‌రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం ఓబిసి సెల్ ఛైర్మన్ యాదయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గిరిధర్‌రెడ్డి, భీమయ్య యాదవ్, మైపాల్‌గౌడ్, కొత్తపల్లి రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా క్యాండిల్ ర్యాలీ



**గద్వాల ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త:** శనివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల భాగంగా ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం క్యాండిల్ ర్యాలీలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్, గద్వాల ఎంపీ ఎన్నికల ఇంచార్జి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంతులతో ముస్తాబైన తహసీల్దార్ కార్యాలయం

**ఇటిక్యాల జూన్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం జూన్ 2న ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టింది. అందులో భాగంగా మండల కేంద్రం లోని తాహసిల్దార్ కార్యాలయానికి విద్యుత్ కాంతులతో అలంకరించింది. ఉదయం 9 గంటలకు తాహసిల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.



### వరద నీటిపై దృష్టి

# డ్రైనేజీలో ఎక్కడా నిలవకుండా చర్యలు

## వర్షపు నీటిని మళ్లించే చర్యలు చేపట్టిన మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా, కాలువల ద్వారా సాఫీగా చెరువులోకి వెళ్లేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. 10,19, 27వ వార్డుల్లో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. రాబోయే వరదనీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా కుర్విన్‌శెట్టి కాలనీ, అలిస్మార్ట్ ఏరియాలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులతో మాట్లాడిన తెలుసుకున్నారు.





మహబూబ్‌నగర్ పట్టణంలో చిన్నపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్న దృష్ట్యా శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో వరదనీరు గుంతల్లో నిలిచిపోతే పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, కావున నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఛైర్మన్ వెంట వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి,జాజిమొగ్గ నర్సింహులు, మున్సిపల్ అధికారులు ఏఈలు వైష్ణవి, సాయిరాం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మహ్మదాబాద్,జూన్1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 6 గం.లకు పారాయణము, సుప్రభాత సేవ, 108సార్లు హనుమన్ చాలీసా పారాయణం తదుపరి తీర్థ ప్రసాదాలు సాయంత్రం స్థానిక వీరాంజనేయస్వామి దేవాలయం నుండి శివాలయం వరకు పల్లకిసేవ, రాత్రి 8 గం.లకు భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే అడ్వకేట్ వంగిపురం కృష్ణమాచార్యులు మాట్లాడుతూ చిన్నాయిపల్లి నుండి మంగంపేట తండా వెళ్లే దారిలో పూర్వం బ్రాహ్మణులు నివసిస్తూ ఉండేవారు. అక్కడి ప్రజలు బ్రాహ్మణులను అయ్యావారు అనేవారు. అక్కడ వెలసిన ఆంజనేయస్వామిని కొలుస్తూ ఉండేవారని ప్రజలకు తెలిపారు. అందుకుగాను ఆ ప్రాంతాన్ని అయ్యావారిపల్లి అని నామకరణం చేశారన్నారు. తదనంతరం వారి వృత్తి నిమిత్తం వలసలు వెళ్లిపోయారు. బ్రాహ్మణులు ఇప్పుడు వారికి ఉన్న కొంత పొలంలో ఉన్న ఆంజనేయస్వామికి అభిషేకం, చందనం, తమలపాకు వడలు సమర్పించి తీర్థ ప్రసాదాలు, అన్న వితరణ చేసి ఘనంగా జన్మదినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో మహ్మదాబాద్ గ్రామ



హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



భజన మండలి సభ్యులు అయ్యావారి వెంకటమ్మ, కుమ్మరి జయమ్మ, సాలె సుగుణ, కమ్మరి లతా, మంగలి ఆంజనేయులు, పుట్టిరాములు, రామచంద్రి, ఊరటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట జూన్ 1 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలో వాగులో ఉండే ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.హనుబలం అసమానమైన భక్తి నిస్వార్థ సేవకు ప్రతీక ఆయిన ఆంజనేయుడు ప్రజలందరికీ బలాన్ని ఆశీస్సులు ఇవ్వాలని ఆంజనేయున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యఓఉలు పి ప్రశాంత్ , కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పి కృష్ణారెడ్డి, అప్పరాల మాజీ సర్పంచ్ మాసన్న , కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు డిరాములు యాదవ్,కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

- ఏజెన్సీపై విచారణ పేరుతో ఆసుపత్రి కార్మికులను పస్తులు ఉంచడం సబబు కాదు
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

**వనపర్తి ప్రతినిధి జూన్1 ప్రభాతవార్త:** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, యంపిఎచ్ పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనం చెల్లించకుండా అంబాయన్స్ ఏజెన్సీ అక్రమాలపై జరుగుతున్న విచారణ పేరుతో కార్మికులకు ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బృందం జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనంలో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూవనపర్తి జిల్లాఅదనపు కలెక్టర్ నరేష్‌కివినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ ఆసుపత్రి కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో అంబాయన్స్ ఏజెన్సీ నిర్వాహకులు తీవ్రమైన నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తూ కార్మికులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోరి ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదలచేసిన ఆస్పత్రికార్మికులకు పస్తులు తప్పడం లేదని వాపోయారు. ఏజెన్సీ పై జరుగుతున్న అధికారుల విచారణకు సహకరిస్తామని కానీ మూడు నెలలకు వేతనాలు లేకపోవడం చేతఇంటి అద్దెలు నెలవారి



అదనపు కలెక్టర్ నరేష్‌కి వినతి పత్రం ఇస్తున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

ఈఎంఐలు, ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నాయని పిల్లల ఫీజులకు కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురువుతున్నారని కనుక మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించినట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటియూసినాయకులుజే.చంద్రయ్య,వరుణ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

- క్రీడలతో పాటు విద్యలో రాణించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి
- ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా పెద్దమందడి, రన్నర్‌గా అడ్డాకుల జట్టు

**పెద్దమందడి, జూన్1 ప్రభాతవార్త:** యువత తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని, ఓటమి గెలుపుకు నాంది కావాలని పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. మే 23 వ తేదీన మద్దినట్ల గ్రామంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, తూడి ప్రభాకర్ రెడ్డిల తల్లిదండ్రులైన తూడి వెంకటమ్మ, తూడి సాయి రెడ్డిల స్మారకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టౌర్న మెంట్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభింయారు. ఈ టౌర్న మెంట్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 జట్లు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్ మ్యాచ్‌లో పెద్దమందడి, అడ్డాకుల జట్లు పోటీ పడగా మొదటిగా బ్యాటింగ్ ఎంచుకున్న పెద్దమందడి జట్టు 15 ఓవర్లలో 133 పరుగులు చేయగా ,రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసిన అడ్డాకుల జుటు 22 పరుగుల తేడాతో ఓటమి పాలైంది .శనివారం సాయంత్రం తూడి శ్రీనివాస్ రెడ్డి ప్రథమ స్థానంలో గెలుపొందిన పెద్దమందడి జట్టుకు రూ.50వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు . ప్లెయర్ ప్లే జట్టుగా కానాయపల్లి జట్టుకు షీల్ట్‌ను అందజేశారు . ఈసందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో తూడి శ్రీనివస్‌రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులు ,యువత క్రీడలతో



పాటు విద్యలో రాణించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో స్థిరపడి ఇటు తల్లిదండ్రులకు ఇటు పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన సూచించారు. యువత మేధావులను ఆదర్శంగాతీసుకుని ముందుకు సాగాలనిఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జల్లాఘణపురం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సాయిచరణ్ ఒడ్డి,సభ ఇన్‌స్పెక్టర్ శివకుమార్,మంగంపల్లిరాఘువెందర్ శెట్టి,పెద్దమందడి ,మద్దిగట్ల ,వెల్టూరు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి ,పుట్టమోని నారాయణ,ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, చాపల సత్యారెడ్డి , రాంచంద్రయ్య గౌడ్ ,రఘవెందర్, కేశవులు గౌడ్, మద్దిగట్ల వివేకానంద యువజన సంఘం సభ్యులు యాదవ్ , ఖాజా మైనోద్దిన్, బాలకృష్ణ,పరమేష్ యాదవ్ ,వంశీనీథ్ గౌడ్, రాములు యాదవ్ ,బాబు సాగర్ ,తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్

**మక్తల్,జూన్ 01 ప్రభాతవార్త :** లింగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.చంద్రశేఖర్‌ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కలిసి వై. చంద్రశేఖర్‌కు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనిల్‌గౌడ్ మాట్లాడుతూ నిస్వార్థంగా, లాభాపేక్ష లేకుండా ప్రత్యక్షంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించేవాడు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి, ఇంకో వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ రెండింటికి సమన్యాయం చేసిన వ్యక్తి వై. చంద్రశేఖర్ అని, దాదాపు మూడు దశాబ్దాలకు



రిటైర్ అయిన ప్రధానోపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

పైగా తన వృత్తి ధర్మాన్ని వృత్తిపట్ల నిబద్ధతను చూపుతూ ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది ప్రయోజనకారులగటులో ఆయన సేవలు చిరస్మరణీయమని, భగవంతుడు భవిష్యత్తులో వై. చంద్రశేఖర్‌కు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖమయ జీవితాన్ని గడపాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు

◆పార్వతమ్మ కళ్యాణ మండపం ప్రారంభం ◆హాజరైన ప్రముఖులు


**గద్వాల ప్రతినిధి జూన్1 ప్రభాతవార్త:** సంఘాల గ్రామంలో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ అయ్యపు రెడ్డి తనభార్య దివంగత పార్వతమ్మ జ్ఞాపకార్థం సుమారు 40 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. సంగాల గ్రామంలోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ హనుమాన్ జన్మదినోత్సవాన్ని ఆలయ ధర్మకర్త , ఆలయ అర్చకులు, గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా స్వామివారికి పూజలు, లక్ష పుష్పార్చన కార్యక్రమాలు చేయడం జరిగింది. గ్రామ ప్రజల సౌకర్యార్థం శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ బిజెపి నేత చెట్టుకింది సంగాల అయ్యపు రెడ్డి దర్మపత్ని కి.శే చెట్టుకింది సంగాల పార్వతమ్మ జ్ఞాపకార్థం కళ్యాణ వేదికను నిర్మించడం జరిగింది. ఈ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రాలయ శ్రీరాఘవేంద్ర స్వామి మఠం వేద పండితుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రత్యేక ఆహ్వానితులను, గ్రామ ప్రజలను ఆలయ ధర్మకర్త సంగాల అయ్యపు రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీపత చారి తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గద్వాల మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృపారెడ్డి,మాజీ సర్పంచ్ పద్మావతి, కేశవరెడ్డి, హన్మంతు గడ్డం కృపారెడ్డి, మాజీ సర్పంచ్ పద్మావతి ,కేవవ రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మహేష్, అయ్యపురెడ్డి కుమారులు, కుటుంబ సభ్యులు, గద్వాల పట్టణ ప్రముఖ వ్యాపారవేత్తలు, గద్వాల ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ మోహన్ రావు గద్వాల కృష్ణవేణి కళాశాల కరస్పాండెంట్ రమేష్, రమ్య జన్నింగ్ మిల్ అధినేత , కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అద్యక్షులు అప్సర్‌పాష, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డమీది రాజశేఖర్ రెడ్డికళ్యాణ వేదిక డిజైనర్ రాంగోపాల్‌రెడ్డి, గ్రామమాజీ తాజా సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, మహిళా భక్తులు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మనుమాన్ జన్మదినోత్సవ వేదుకలను ఘనంగా జరుపుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి జయంతి వేడుకలు



ఆంజనేయస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

**బిజినపల్లి,జూన్01 ప్రభాతవార్త:** పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం ముందున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆంజనేయస్వామి జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వెల్దండ సురేష్ మాట్లాడుతూ అత్యంత శక్తివంతుడని, భక్తులు కోరిన కోరికలు శీఘ్రంగా నెరవేరతాయని భక్తుల నమ్మకమన్నారు. ప్రతి అమావాస్య రోజు విశేషంగా భక్తులు ఇక్కడ నిద్రించడం, సంతానం పొందుటకు విశేషంగా భక్తులు వస్తారని తెలిపారు. గ్రహదోష పరిహారం పొంది వివాహం కాని వారు సంతానం కానివారు ఉన్నత విద్య, కళ్యాణ ప్రాప్తి కొరకు భక్తులు అమావాస్య రోజులలో అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. ప్రతి ఆదివారం ఆలయ ఆవరణలోని దేవతా వృక్షాలకు తెల్ల జిల్లెడు బిల్వం, ఉసిరి, వేప, జమ్మి, రావిచెట్టు వృక్షాలకు ప్రత్యేకంగా అభిషేకాలు పూజలలో అధికంగా భక్తులు పాల్గొంటారని అన్నారు. ఉదయ కాలంలో పంచామృత అభిషేకం, తమలపాకుల ఆకుపూజ, సింధూర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో 21 ఫీట్ల హనుమాన్ విగ్రహంఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. అనంతరం ఆలయఆవరణలో అష్టోత్తర పూజా, మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన,స్వామివారికి అభిషేకంభక్తులచే నిర్వహించారు. ఆలయ ఆవరణలో అష్టోత్తర పూజా, మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, స్వామివారికి అభిషేకం, భక్తులచే నిర్వహించారు. ఆలయ ఆవరణలో పల్లకిసేవ,డోలోత్సవం కార్యక్రమంనిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విఠల్, రామచంద్రారెడ్డి, డా.పి. గోపాల్, సురెందర్, నాగేష్, మండల పరిషత్ అధ్యక్షులు పుష్పాల శ్రీనివాస్‌గౌడ్, గోపాలస్వామి, బండారు జగదీష్‌కుమార్, గుంటి వినయ్, దినేష్, బాలకృష్ణ, లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.



**అయిజ జూన్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూరం గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 7 గంటలకు గ్రామంలో ఒక ఇంటి నుండి ఒక బిందె నీళ్ల రాగి, మట్టి కళశాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకానికి నీళ్ల తీసుకువచ్చి గంగాభిషేకము పంచామృత అభిషేకము తమలపాకుల ఆకు పూజ స్వామివారికి పుష్పాలతో సుందరంగా అలంకరించి జయంతి వేడుకలు ఆధ్యాత్మిక పండుగ వాతావరణం మధ్య ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఊరి పురవాడల గుండా వెంకటాపురం స్టేజి వరకు సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవం విగ్రహమూర్తిలను ఊరేగింపుగా శ్రీరామ నామాన్ని పలుకుతూ గుడికి చేరుకున్నారు. విధి వాడలలో ఊరేగింపుగా వచ్చే ఉత్సవ విగ్రహాలకు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటున్నారు. అలాగే అయిజ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకల్లో బాగా పట్టణ పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కుర్వ బికె శ్రీనివాసులు,జర్నలిస్టు కె.రాజు,కుర్వఉరుకుందు, కుమ్మరి ఉరుకుందు, కుమ్మరి కృష్ణ, బజరంగదళ్ యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి డాన్స్ పోటిల్లో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

**కొత్తకోట జూన్ 1 ప్రభాతవార్త:** హైదారాబాద్ మహానగరంలో శుక్రవారం భాస్కర ఆడిటోరియంలో సమ్మర్ స్పెషల్ స్టేట్ లెవెల్ డాన్స్ కాంపిటీషిన్ నిరహించారు. కొత్తకోటకు చెందిన బన్నీ మాస్టర్ క్రియేటివ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని అత్యధిక అవార్డులు సాధించినట్లు మాస్టర్ బన్నీ వెంకటేష్ తెలిపారు. జూనియర్, సబ్ జూనియర్, కేటగిరిలో సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైస్, బెస్ట్ ఎఫోర్ట్ అవార్డు, ఎనర్జిటిక్ అవార్డ్,అండ్ డాన్సర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ సాధించి వచ్చి తెలిపారు. నెల రోజుల్లోనే మంచి ప్రతిభ కనబరిచి , ఢీ1 విన్నర్ హరినాథ్‌రెడ్డి మాస్టర్ చేతుల మీదుగా అవార్డ్స్ తీసుకుని అభినందనలు పొందడం జరిగిందని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థుల తల్లిదండ్రులు మాస్టర్‌ను అభినందించారు.



## త్యాగాల పుట్టుక తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

కవులు వెనకబడిన పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చారని చెప్పకతప్పదు. నాటి రజాకార్ల రావణకాష్టకు పరాకాష్టగా సాయుధ యోధులు పోరాడిన ఆనవాళ్లుగా పాలమూరు జిల్లా కేంద్రంలోని తూర్పుకమాన్, గడియారం చౌరస్తా, అప్పం పల్లి, వర్ధమానపురం (వడ్డేమాన్), కందూరు, నసరుల్లాబాద్, బీచుపల్లిలోని నిజాంకొండ సాక్షి నిలిచాయని చెప్పకతప్పదు.

## ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్‌ను రద్దు చేయలే..



**కొత్తకోట జూన్ 1 ప్రభాతవార్త :** ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ ను రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యఓఉరాలు మంజుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తకోట ప్రాథమిక ఆసుపత్రి ముందు ఆశా కార్యకర్తలు నిరసన తెలిపి డాక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగునంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలకు గాను 18000పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఇవ్వాలని కోరారు. 50 లక్షలు ఇన్సూరెన్స్ ను వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలకు చెల్లించాలని ఇస్తున్న వారితోషకాలను సగం సెన్షన్ చెల్లించాలని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంలో కూడిన క్యాజువల్ సెలువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రేణుక, చంద్రకళ, మంజుల, వరలక్ష్మి, ఇందిరా, స్వాతి , గీత . రజిత, కాంచన తదితరులు పాల్గొన్నారు

## రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం:కేసు నమోదు



**లింగాల, జూన్ 01 ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పక్కా సమాచారంతో శనివారం ముక్కిడిగుండాల గ్రామానికి చెందిన మూడవత్ రాజు, మూడావత్ సేవ్యి అనే వ్యక్తులు మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమంగా దాచి ఉంచిన నల్లబెల్లం స్వాధీనం

### ఒకరిపై కేసు నమోదు

**లింగాల, జూన్ 01 ప్రభాతవార్త :** ఎవరైనా అక్రమంగా నల్లబెల్లాన్ని రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అక్రమంగా దాచి ఉంచిన నల్లబెల్లం స్థావరాలపై పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన శ్రీశైలంతన వ్యవసాయపొలంలో గడ్డివా ములో అక్రమంగా దాచి ఉంచిన 25 బ్యాగుల నల్లబెల్లం, 10 కిలోల పట్టికను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అక్రమంగా నల్లబెల్లం దాచిఉంచిన వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి వారైనా సరే నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మక్తల్‌లో సైక్లింగ్ పోటీలు



**మక్తల్, జూన్ 01 ప్రభాతవార్త :** ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఈనెల 3న స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి గోపాలం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి జూన్ చివరి వారంలో కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఆధార్‌కార్డు సైకిల్ హెల్మెట్ క్రీడా దుస్తులు ధరించి మక్తల్ మిని స్టేడియంలో సమర్పించాలని తెలియజేశారు.

## చింతల్‌బస్తీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మక్తల్, జూన్ 01 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని చింతల్‌బస్తీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవాయంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## ఘనంగా రాష్ట్ర నాయకుడి జన్మదిన వేడుకలు

**లింగాల, జూన్ 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలోమాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుని ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు కొండల్ రావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, బాలాజీ, ఇందిరమ్మ, వెంకటయ్య, తరుణ్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో ఇవ్వాలి

### అధికారులకు కలెక్టర్ సంతోష్ ఆదేశాలు



**గద్వాల ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త:** పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏకరూప దుస్తులు సకాలంలో అందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం గద్వాలలోని భీమ్‌నగర్‌లో ఉన్న ఏకరూప వస్త్రాల కటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వస్త్రాలను కట్ చేసేందుకు యంత్రాలను వినియోగిస్తుండడంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కట్ చేసిన వస్త్రాలను స్టిచ్చింగ్ చేసే కేంద్రాలకు సకాలంలో పంపించి పూర్తయిన ఏకరూప దుస్తులను విద్యార్థులను సకాలంలో అందజేయాలన్నారు. పాఠశాలలో పున:ప్రారంభం కాకముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింగ్‌రావు, ఏపిడి నరసింహులు ఉన్నారు.

## పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్

**వనపర్తి ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త :** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలను పకడ్బందీగా నిర్వహించాలనిఅదనపు కలెక్టర్ రెవెన్యూయం.నగేష్ ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తిలోని అనుస్ అకాడమి ఉన్నత పాఠ శాల ,చాణక్య ఉన్నత పాఠశాలను సందర్శించారు. పరీక్షల నిర్వ హణకు చేసిన ఏర్పాట్లను పరిశిలించారు. బెంచీలు, సిటింగ్ అరేంజిమెంట్, సి.సికెమేరాలు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షలను పకడ్భందీగా నిర్వహించాలని , నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఖరీఫ్ విత్తన వివరాలను వెల్లడించాలి

● కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రయ్య

**వనపర్తి ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు అందుబాటులో ఉన్న విత్తన విరాలను రైతులకు వెల్లడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె చంద్రయ్య జిల్లా కలెక్టర్ ను, జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలో పత్తి విత్తనాలు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం జిల్లా రైతులపై ఉండదన్నారు. రైతులు వరి, వెరుశనగ ,మొక్కజొన్న ఆముదం, పత్తి, కంది, తదితర పంటలు సాగు చేస్తామన్నారు. రోహిణి కార్తి రావటంతో బోర్ల కింద వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్దమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఏఏ పంటలు ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు. ఎంత విత్తనం అవసరం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనం ఎంత అన్న వివరాలు ప్రకటించాలన్నారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిస్తే రైతుల్లో ఆందోళన ఉండదన్నారు. కృత్రిమ కొరత సృష్టించిన విత్తన డీలర్లు , వ్యాపారులు అధిక ధరకు రైతులకు అంటగట్టే ప్రమాదం తప్పుతుందన్నారు. నకిలి, కల్తీ, విత్తనాలు నానాటికి పెరుగుతున్నాయని రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు , ఎమ్మార్వోలు ప్రతినిత్యం విత్తన దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. విత్తనాలను అధిక ధరకు అమ్మకుండషాపుల వద్ద ధరలను నోటీసు బోర్డులపై పెట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల అమ్మకం దారులు, బ్లాక్ మార్కెటీర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువు కోసం జీలుగా , జనుము, పెసర విత్తనాలను 60 శాతం సభ్యిడిపై ఇస్తున్నామని చెబుతున్నారని జీలగ తప్ప ఇతర విత్తనాలు ఇవ్వటం లేదన్నారు. రైతుల డిమాండ్ తగ్గ పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని , లేదంటే రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చారించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ సిపిఐ గోపాల్‌పేట మండల మాజీ కార్యదర్శి శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

● అలరించిన చిన్నారుల ఆటపాట



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 01 ప్రభాతవార్త:** బాదేపల్లి పట్టణంలో శనివారం స్మార్ట్ వండర్ స్కూల్లో వర్ష కల్చర్ల అకాడమి, సంస్కార భారతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. నటరాజుడికి పూజ కార్యక్రమం నిర్వహించి వర్ష కల్చరల్ అకాడమి డైరెక్టర్ వర్ష సూరజ్ మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనం నుంచి దేశభక్తి సంస్కృతి సంప్రదాయాల కళపట్ల అవగాహన కల్పించాలని చిన్నతనం నుంచి నీతి నిజాయతీ, దేశభక్తి, మనసంస్కృతి సంప్రదాయాలు కళ పెంపొందించే కార్యక్రమాలపట్ల ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. తమ చిన్నారులకు తల్లిదండ్రులు వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలకు విద్యతో పాటు నృత్యం, చిత్రలేఖనం, జానపద కళలు, కూచిపూడి, భరత నాట్యం వేషధారణ ఫోక్‌సాంగ్స్ కళాకారులుగా ప్రోత్సహించాలని కోరారు. ఎందరో చిన్నారులు కళలు పోషణ వంటి వాటి పట్ల ఇప్పుడు ఆసక్తి కనబరుస్తున్నారు. వీరిని ప్రోత్సహించేందుకు బాలభవనం ఎంతో అవసరమన్నారు. దీనివల్ల మానసిక వికాసాన్ని పెంపొందుతూ కళ పెంచి పోషించే ఆస్కారం ఉందన్నారు. కార్యక్రమంలో వర్షా కల్చరల్ అకాడమి డైరెక్టర్ వర్ష సూజర్ స్కూల్ స్టాఫ్ కృష్ణవేణి సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, రణధీర్, విద్యార్థులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పూరి సురేష్ శెట్టి సేవలకు గుర్తింపుగా డాక్టరేట్

### వనపర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సురేష్ శెట్టికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పూరి సురేష్ శెట్టి డాక్టరేట్ పెందిన సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో షాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ కలబ్ అధ్యక్ష కార్యదర్శులు అంబటి స్వామి , పూడురు పవన్ కుమార్ లు మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనా కాలంలో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచెయకుండా కరోనా పేషెంట్స్ దగ్గరికి వెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేశారని వారు చెప్పారు, కృష్ణపట్నం ఆనందయ్య మందును, నిత్యవసర వస్తువులు, పలు రకాల సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవా సమితి , వాసవి క్లబ్ ద్వారా సేవలు అందించారని వారు వెల్లడించారు. ఆయన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనంగా సత్కరించారని వారు చెప్పారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ కు గౌరవ సలహా దారులుగా సేవలు అందిస్తున్నారని వారు చెప్పారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు డి.రవి ప్రసాద్ కాటేపాగ ఉస్సేన్, కానమోని ఆంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సాయిరాం తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యేపై తెరవెనుక ఆరోపణలు చేస్తే సహించం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్




**రాజాపూర్, జూన్ 01 ప్రభాతవార్త :** జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డిపై తెర వెనుక ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ కావలి శివకుమార్ అన్నారు. శనివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమా వేశం ఏర్పాటు చేశారు. భారత రాష్ట్ర సమితికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటివి మానుకోవాలన్నారు. ఏవైనా ఆరోపణలు చేస్తే తెరవెనుక ఉండి చేయొద్దని ఆధారాలతో పాటు తెరముందుకు వచ్చి నిరూపించాలని అన్నారు. తమ ఎమ్మెల్యే రంగారెడ్డిగూడ గ్రామంలో 15 వేల టిప్పర్ల మట్టిని అక్రమంగాతరలించారని ఆరోపించడం సరైంది కాదని, 15 వేల ట్రిప్పుల మట్టిని తరలించకుంటే ముక్కు భూమికి రాస్తారా అని అన్నారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని లేనిపోని నిందలు మోపడం సరైంది కాదని అలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సమావేశంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన గద్వాల

**గద్వాల ప్రతినిధి జూన్ 1 ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పై రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.














## ఆశాలకు నష్టం కలిగించే పరీక్షను ఉపసంహరించుకోవాలి

**పాన్‌గల్ జూన్1 ప్రభాతవార్త:** తెలం గాణ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు పరీక్షలు నిర్వహించే విధానాన్ని ఉప సంహరించుకోవాలని ఆశా వర్కర్స్ యూని యన్ సీఐటీయు పాన్‌గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శని వారం డా. హరినాథ్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆశావర్కర్స్ అలివేల, లక్ష్మి, సువర్ణ, ఆశమ్మలు మాట్లాడుతూ ఆశావర్కర్లకు నేటికి ఫిక్స్డ్ వేతనం లేదని ఫిక్స్డ్‌వేతనం కోసం ఉద్యమించాలన్నారు. ఆశవర్కర్స్ కు నష్టం కలి గించే ఉద్యోగాలను ఇబ్బంది పెట్టే సమస్యలు సృష్టించి ఆశవర్కర్స్ కు ఎగ్జామ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. చదు వుతో సంబంధం లేకుండా కూడా కొంతమంది ఆశవర్కర్లు ఏళ్ల తరబడి విధు లు నిర్వహిస్తున్నారు. ఆశవర్కర్లు, ఒకవైపు పనిబారంతో ఇబ్బంది పడు తుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతా మనడం సరైన విధానం కాదన్నారు. పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్య క్రమంలో ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు సత్కారం

**వనపర్తి ప్రతినిధి జూన్ 1 ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పానుగల్ పిఎస్ ఎస్.గోపాల్‌రెడ్డి, ఏఎస్సై మదనాపూర్ ఐపిఎస్, ఎం.చెన్నయ్య, హెడ్ కానిస్టేబుల్ పెద్దమందడి పిఎస్ జిల్లా ఎస్పీ రక్షిత కెమూర్తి ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిన్నటితో తమ సర్వీస్ ను ముగిం చుకుని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 35 సంవత్సరాల 4 నెలల 27 రోజులు క్రమశిక్షణతో పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు అడిషనల్ ఎస్పీ ఎఆర్ వీరరెడ్డి, డిఎస్పి జె.వెంకటేశ్వరరావు, రిజర్వ్ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**వెల్దండ, జూన్01 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిం చాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రవి, ఏఓ మంజులలు పేర్కొన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంతో పాటు అజిలాపూర్, భైరాపూర్ గ్రామాల్లో విత్తన, పురుగు మందుల, ఎరువుల డీలర్ల దుకాణాలను పోలీస్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి, ఏఓ మంజుల మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు అందించాలని, స్టాక్ రికార్డునందు స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, బ్లాక్ బోర్డుపై విత్తన ధర, స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. విత్తనాలను ఎమ్మార్పీ ధరకు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**మల్దకల్, జూన్ 1 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరి గాయి. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లా దరావు, కాన్యనిర్వాహణాధికారి సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉద యం ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు సుప్రభాత సేవ, అభిషేకాలు, అలంకార సేవ, మహా మంగళహారతి, నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన శంకరన్న దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, చంద్రశేఖర్ రావు, ధర్మన్న, తదితరులు పాల్గొన్నారు.